# గంగరేగిచెట్టు


ఎచ్చమ్మతల్లి పురుట్లనె కాలంజేసింది. ఆపిల్లపుట్టింది మూలనక్షత్రం. ఇగ ఆనక్షత్ర బలంకొద్ది కావల్సిన పని అయింది. 'ఈపిల్లపుట్టి నాలక్ష్మిని దిగమింగె' నని తండ్రికాశిరెడ్డి పిల్లను జూస్తె సీమలు, జెర్లు వాకినట్లు సీద రిచ్చు కుంటుండె. పాపం! ఆపిల్లకు యాళ్ళ పాళ్ళసూసె టోళ్ళు లేకపోతె ఆపిల్లను గొంచపోయి రుక్కుణమ్మ పెంచుకొన్నది. ఆపిల్ల పాలమూర్ల పెరిగింది.

కాశిరెడ్డి ఉక్కుకడ్డి అసొంటిమనిషి. నడుస్తుంటె బూమి నాదిచ్చేది. పల్కపెయ్యి, బారెడుఎద, కోసుకండ్లు, సూడసక్కనిమనిషి. యశోదకు వొంకుల ఎంటికలు దప్ప అంతా తండ్రి పోపడే. తండ్రినోట్ల దుసి పడ్డట్లుంటది. బిడ్డదిక్కు మనసు రాయిజేసుకున్న కాశిరెడ్డికి ఎప్పుడో కలలభక్షాలుదిన్నట్లు బిడ్డ కండ్లల్లవడ్తే రాయివారిన మనసు ఎన్నముద్దోలె అయ్యేది. అడప దడప పేషీల కని మొకద్దమల కని పాలమూరికొచ్చినప్పుడల్లా బిడ్డను జూసి పోయెటోడు. అప్పుడు తనను బిల్సుక పోసికె వొచ్చిన జతగాండ్లను జూసి "అబ్బ! మా నాయి నొచ్చిండు. ఈయాళ్ల గాజప్పలాట ఆడను పొద్దుమూకి గూడ ఎన్నెలకుప్పలాటకు ఉద్దిని ఎవర్నన్న ఏరుకోండి." అని ఇంటి కెవరో కావల్సిన సుట్టపాయన వొచ్చినట్లు చెప్పేది.

ఎప్పటితీర్గనె ఈ త్యాప గూడ కాశన్న పాలమూరి కొచ్చిండు. ఎచ్చమ్మ కిప్పుడు తొమ్మిదేండ్లు. ఎప్పటితీర్గ గాకుండ, ఈ సారి తండ్రొచ్చి స్తానం జేసిరాంగనే అద్దం బొట్టుపుల్ల, కుంకుమ తెచ్చి

ఇచ్చింది. తండ్రి అద్దంల నామం దిద్దుకుంటుంటె ఎన్కనుండి వొచ్చి. “నాయినా !” అని బుజాలు పట్టుకొని యాళ్ళాడింది. తన మొకం పక్కకు బిడ్డమొకం అచ్చం చిన్నకాళ నోప్పెత అద్దంల గానొచ్చింది. అదిజూసి తండ్రికడుపుల చేయిపెట్టితిప్పినట్లైంది. అమాతం చేతులుమల్చి బుజాల మీదికి బిడ్డను గుంజుకొని, రొమ్ముల మీదేసుకొని “ఎచ్చులూ ! నా ఎచ్చులూ !” అనుకుంట ముద్దిచ్చుకున్నడు.

ఎచ్చుమ్మతల్లి సరస్వతమ్మ తద్దినం పుష్యమాసంల నే వస్తది. సంక్రాంతిపండుగ అనాటికి రెండుదినాలు అటో ఇటో ఉంటది. ఇగ సంకు రాత్రినెల నిలవెట్టంగనే చెల్లెలు ముత్యాలమ్మ, మేనల్లుడు రఘునాథరెడ్డి ఊళ్ళె ఉన్న అల్లుడు వెంకట్రెడ్డి అంతా అయింట్ల జేరుకునెటోళ్ళు. ఈ దినాల్లనే పిల్లను ఎంటవెట్టుకొని పాలమూరినుండి చుక్కఅమ్మగాద బిజినపల్లెకు వొస్తుండె. బిజినపల్లెకు వొచ్చినప్పుడల్ల ముత్యాలమ్మ అన్నను జూసి “అన్నా, తల్లిగారింటిసమందం తెగదెంపులు జేయకు. మా యత్తగారింట్ల నామాట నెగ్గేటందుకు నా తల్లిగారిబలం ఉండాలె. అందుకోసం నీపిల్లల్ల ఒకాన్ని నాకొడుక్కు ఇయ్యరాదా? నీపిల్ల నాఇంట్ల ఉంటె యాదాడి కోనాయి గీని, సాని ఒకటియ్యాలె గాకుండ మన పిల్లల సమందాలు జారాకుంది రెండుఇండ్లోళ్ళకు రాకపోకలు నడుస్తయి. మీబావ లెక్క కొంచెంగ్నగడిది” అని సతిమ్మక తింటుంటె, అపోరుపడలేక కాశిరెడ్డి “నీసాయ్క ఎక్కువైందే ముత్తెం, నదే నీలి నిస్తలే” అని మాటిచ్చిండు. కాని మొన్న పాలమూరికి పోయి వొచ్చినప్పటినుండి ఎకోదనే కాశన్న కండ్లల్ల మెదల వట్టింది. ‘అదె మా ముత్యాలకొడుకు రాగనికి ఎప్పుడన్నను ఇయ్యాలె. దీనికి ఇంకో కాడ గట్టిపెడ్త’ అని అనుకొన్నడు. అనుకున్నట్టు ఆను బిగ్గెల్లె పెద్దగుట్టాన్ని ఎక్క- వెన్నారం పయనమై పెద్దెలు ముత్యాలమ్మ ఇంటికిపోయిండు.



ఎన్నడూ పిల్చినా రాని అన్న పెద్దగుట్టా నెక్కి పక్కోడు పక్కోడు మనుకుంట వోయి ఇంటికమాన్ ముంగల దిగంగనే రంతు గుర్తుపట్టి ముత్యాలమ్మ పాటకు లకునడ్చుకుం బొచ్చి "ఏందే అన్న! అంతబాగేనా?" అని అడిగింది. "అంతబాగే ముత్యాలు గా వేది? ఇంట్లకపద. నీ కోమాట జెప్పిపో వాలె నని వొచ్చిన" అని మాట్లాడుకుంట అన్నాచెల్లెండ్లిద్దరు భవంతిలకు వోయి కూసున్నరు. చెల్లెల్ని జూసి కాశిరెడ్డి "సూడు ముత్యాలు మొన్నొకపారి మనంఅనుకున్నట్లు నీ కొడుక్కి సీతని గాదు. తల్లిలేనిపిల్ల ఎప్పటికైనా ఇస్త. ఇంటికు నీ వెంట నోరుతెరిసినా గది నీ పూలు పుట్కలవద్ద వసుకో" అన్నడు.

అన్న మాట ఇన్నముత్యాలమ్మకు ఏ మనాల్నో తెల్వలేదు. కొంచెం తట పటాయించింది. 'పాడుసక్రెం అని మా జిల్లన్నపుడు తల్లిలేని పిల్లను ఎవ్వరు ఒల్ల మంటెబల్లెం అన్నప్పుడు, మనుసు ఇర్గిన అన్ననే రుక్కిణమ్మకు సాక్కో మని ఇచ్చె గద. మరి ఇయాళ్ళ ఆపిల్లను అన్నెట్ల దెస్తడు? ఆ మెట్ల ఇస్తది? ఇస్తెమట్కి నే నెట్ల జేసుకొంట? నా శ్లెపరు? నేనెపరు?' అని రెప్పపాటుసేపు ఆలోచనజేసింది. ఇంతట్లనె తేరుకొని, 'ఏసిగె అంత అన్న ఉండంగ నాకేంబయిం. ఆపోరి నా అన్ననెత్తురుకండ గా కుంటె మందిపిల్లనా? మాఅన్న కాశన్నమాటకు ఎదురుపలికే నాదుడు ఎవ డుండడూ అంట? సూర్యుడుతనో దైతే సుక్కలన్నీ తన కుక్కలంట. ఊరి శ్రైనమపిపి, మాలీ, పోలీస్, పటేళ్ను, సేతు ఉన్న అన్న ముంగల కడమ సుట్టాలందరు కుక్కలసె పెండ్లే గద. దేవుని దయ ఎట్లుందోగని పిళ్ల పుట్టినకాణ్ణుంచి నా కన్నంత దానిమీదనే ఉండె. మా దొర బియానికి కుయిక్కమన లేదుగని, అనాదె పిల్లను దీసక పోక పోయినాను. మారాగనికి ఈడూ జోడు ముద్దుగుంటది. సిపిరికండ్ల సిలి కాటికకండ్ల పిళ్ల మీద దిగదుడ్సు కన్న పనికిరాదు. అని అనుకొని,

"అన్నా. నీమాట ఎన్నడన్న కాదన్ననా ? ఈమాట మీబావచెవుల నిహా సంగ ఏస్త. బరువు భారాలన్ని నీవే మాటమట్కు ఖాయం" అన్నది.

ఈసారి నెల్లాళ్ళముందే ముత్యాలమ్మ తల్లిగారిఊరి కి పయినం గట్టి అన్నింట్ల పీటవెట్టింది. ఆడిపిల్ల వొచ్చి నెల్లాళ్ళు తనింట్ల గూసు న్నం అపగింజంత ఇష్టంలేదు. వాడినెకిష్టమ్మకు. ఇన్నాళ్ళు ఆడివిల్ల ఇంటికొచ్చిందంటె కిష్టమ్మ ఇగలేనిఇయంతోటి పైనిండ కండ్లువెట్టుకోని మెలిగేది. ఈత్యాప "మాకూ తల్లిగారిండ్లున్నవి గని గిన్ని వైనా లెరుగం తల్లీ ! ఈ ముక్కుమీదికోపాల తోటి ఎవ రేగుతరు అని రుస రుస లాడ్కం మొదలువెట్టింది. ముత్యాలమ్మ భోజనానికి రాక తొలిగనె కం చుట్ల కోడికూర సగందీసి గుండుగిన్నె లేసి ఉట్టిమీదకి ఎక్కిచ్చేది. షష్టి వారాలు దీరి నెల్లాళ్ళు గడ్సినా అమ్మో ! ఎంకీ నెయ్యి గెఱకకుండి అంబ్లైత వని దుత్తకు దుత్త పెద్దగోలెంల దాసేది. ఇగ పాలదాయకాడ. సల్లిపెప్పుకాడ. కట్టు కావ లుండేది. పిల్లకల్లు రాంగనె సన్నుబుడ్డెకు ముందే దీస్కొని పంటెదికమిలికని చెప్పుతుండె. ఇవన్నిజూసి అరికాలిమంట నెత్తి కెక్కినగని. ఉగాసిన్ని దిగమింగుకొని 'ఉట్టి ఎన్నాళ్ళా గుంటది ఊగని ఊగి ఊగి ఉన్న కాడ్కె వొస్తది' అని తమాయించుకొని. అన్నచెవుల వడకుండనే నడుపుకొచ్చింది.

ఇంతట్ల పాలమూరికెళ్ళి ఎచ్చమ్మ రానేవొచ్చింది. ఉంగురాలు దిరిగిన ఎంటికలు కండ్లమీద గుత్తు లోలెవాల్తుంటె. పొట్టిజ దేసుకొని ఒంటిముత్యం ఊగులాడె కిలావర్ పూలు చెవులకు మెళ్ళకు ఎఱ్ఱరాళ్ళ పత్కంల గలిపి గుచ్చిన గోదుమాణి దం దేసుకొని కిల కిలమను కుందొ చ్చింది. ఈపిల్లరాంగనే ఇల్లు పచ్చతోరణాలు గట్టినట్లు బంతిపూలు పూసి నట్లు ఎన్నెల గాసినట్లు కళ కళలాడింది. పిల్ల నిజానికి సక్కని చెక్కడపు బొమ్మ కాదు. అయినా ఆపిల్ల మొకంల కళ ఏందో గని ఒక్కసారిజూస్తె

మళ్లా మళ్లీ సూడబుద్దైతది. అది నగినప్పుడు కుడిదిక్కు సొట్టలువడేదాని పాలచెంపలు ముద్దులుగుమ్మరిచ్చ బుద్దైతవి.

జజినపల్లెల ఎచ్చమ్మవాళ్ళిల్లుకంచెంత పెద్దది. లంకనొంటి ఆపాత కొంపల మొన్ననె వాళ్లనాయిన ఇంటికి దక్షిణపుదిక్కున ఒంకులు భవంతి లేపిండు. ఈకొత్తభవంతి కచ్చేరి అయింది మొగోళ్లకు. ఆడ మూడుపొద్దులు అందరుజేరి ఊరి మీదిముచ్చట్లు, న్యాయాలు, తీర్పులు జర్పుకుంట ఉంటరు. అందుకోసం ఆదిక్కుకు పిల్లలు, ఆడోళ్లెవ్వరు వోరు. ఈకొత్తటంకులకు పాతింటికి నడుమ ప్రాకీవెట్టిన ఉత్త సోటుంది. అణ్ణే పెద్ద సేదురు బాయి ఉండది. ఇంటికొచ్చిన సుట్ట పక్కాలు, మొగోళ్ళు ఈడ్నే స్తానాలుజేస్తరు. దాని కానిచ్చి ఏసిన సప్రం లనే వొడ్లదంపుకం, అట్కులుగొట్కం గిట్ల జర్గుతవి. అవతల పెద్ద పెరడుండది. ఈ ఉత్త సోటుకు ఆవల పెరటికి నడుంగ ల దిడ్డితలు పుండది. ఆ దిడ్డితలుపు దాత్తే ఆ డున్నపసులకొట్టాలు గడ్డివాములు గండ్లపత్తవి. ఈడ రొండు మూడు యాప, చింత, తుమ్మ, మామిడి చెట్లున్నవి. ఇవన్నిటి కన్న సెప్పదగ్గది ఓరేగిచెట్టుండది. ఇవన్ని ఒగెత్తు ఇగ ఆడున్న రేగిసెట్టు ఒగెత్తు. ఎవ్వి సెట్లుంటెవేంది? రేగి సెట్టు కున్నఖదరు ఆడ యా సెట్టుకులేదు. ఎందుకంటె ఆ నెలల పిల్లలకు గావల్సినపండ్లిచ్చేది గా చెట్టొక్కటే. ఐతె పిల్లలనోట్ల గడ్డి గొట్టినట్లు ఆడికి పోకుండ ఆ దిడ్డిదరువాజకు మూసచిక్కుతాలం తగిలిచ్చిన్రు. ఎందుకంటె పెరట్ల పాతగోడ లెన్కున్న పెద్దబాయిల మొన్న మొన్ననే కర్ణపు రవుణమ్మకోడలు చిన్నతాయారమ్మ పడి సచ్చి దయ్యమైందంట. ఇంగ అది ముందే బాపనిదయ్యం. పత్తె ఇడ్వదు. అది గాక అభంశుభం దీరక కోరికల్తోటిఉండె; ఇంగ అసొంటి దయ్యపు గాలి గీలి పిల్లలకు యాడ దాక్తదో అనే బుగుల్తోటి ఆ దిడ్డి

తెల్వు దెర్సకమే లేదు. గుడ్లుస్కోలె కండ్లు మూసుకునే పిల్లలు ఆదిక్కు-జూసుకుంట గుటుక్కు: మింగి మింగి పెట్టు మాటనేమర్సి ఉంటున్నరు.

ఇంగిలీకం అన్నొంటివేళ వొచ్చినంక పిల్లలందరికీ ఆటిడు పైండ. ఇంట్ల ఆడోళ్ళు నకీనాలు జట్టుకుంట. అరిసెల సందిగొట్టుకుంట సొగ్గె ఇసురుకుంట, పేనీలకు సొమ్మరిజల్లుకుంట, పొలాడికొరకు కాకరొల్లు పొతంజేపిచ్చుకుంట, ఆయాపను అల్లపటి పిల్లల మిడినిగరాని రొంపెం నల్కి డిసిన్రు. ఇంగ పిల్లలుగూడ పిట్టుడు సొంత్రం పెట్టు: పెద్ద బుడు పెట్టు, పెల్ల బొమ్మనపెట్టు అని ఊరి తల్లుల ఈ బడి పుస్తకం మానిన్రు సిరిదిండ్లమీద సింటె బూడి బల్పాలు బలపాలు పట్టుకొని, ఒంట్లు, ఓను మాలు రాసుకుంట, సదువుకుంట తిర్గపట్టిన్రు ఇట్లలిగరాగాలు మాని నక్కుంట, నుట్న కుంటు ప పిల్లలను జూసి, తల్లి నడిస్తె పిల్ల గరుస్త దని తల్లినంరకు అల్కపోయిన సంటిపిల్లలు గూడ దిగి తక్కు టగ్గులు ఏస్కం మొదలుపెట్టిన్రు.

ఎచ్చమ్మ సన్న సుక్క- చేతుల పట్టుకొని పల్కుమంచం ఎక్కి-కూసోని పిల్లలకు పద్యాలు అంగ్రేజు నెలలపేర్లు నోటికి యాదిజేపిస్తుం డది. పిల్లలందరికీ ఎచ్చమ్మంటె గురి గుదిరింది అప్పటికే పంజమ్ జమాత్ చదువుతున్న రఘునాథరెడ్డికి ఉన్న- మే గని అంగిరీజ్ రాదు.' అసోంటె ఏళ మూతి గుండుగపెట్టి అంగిరీజ్ సదువుతుంటె పెద్ద లాట్‌సాబ్ బిడ్డోలె ఉండది. మరి ఈసదువు నా కొస్తె బాగుండు ననుకున్నడు. అయితె గా పోర్ని ఎట్లడ్గి నేర్సు కోవాలె, నాకంటె సిన్న గుండియమ్మ-గదా, పోని, ఇప్పుడు నేర్సుకో కుంటె రేపు ఎందబెంబల మామ, "అరె పిలగాండ్లు, మీరు నేర్సుకున్న కొత్త కొత్త పాఠాలు సదివి నాకు యినిపియ్యుండి" అని అడిగితె, ఏళ గీ అంగిరీజు సదుపుతడు. మరి నాకు రా కుంటె నొక్క బంమ కోపాల్పిస్తడు. అన్కు బసోరి యాడ నేర్పిందో ఇన్న

ఎల్లిపాయెటటాకిరో నాయిన ఏదైన ఉపాయంజేసి నేను అంగిరీజు నేర్సుకోవాలె' అనుకోని ఓ తంతు పన్నిండు.

పిల్లల్నందర్ని పిల్సి కూసోవెట్టుకోని "అరె, తమ్మి, తమ్మి, సెల్లె బుచ్చి, బుచ్చి ఇగసూడుండి! మీరందరు. అంగిరీజు నెలలపేర్లు తప్పువోకుంట పదిసార్లు సదివితె, ఎండవూట మన ఊరెన్క ర్యాగోళ్ళకెల్లి పచ్చిశెనక్కాయ దెచ్చిపెడ్త నన్నడు. ఆమాట ఇని పిల్లలు "బావ బావ. అన్న ఇగో అప్పుడే గవి మా క్యాదొస్తవి: అగో ఎవ్వక్క లేదు పట్నంలెక్క; వొచ్చిన పుట్నంగింజ, దానికే వస్తవి. రాగన్నె గివి రావు గని నీ సేవని జెప్తె అది జేస్తమే. నీవు పెద్దగాయికి ఒంట గొట్టువోతె వెంట మోసుకొస్తం. పొడితువాలు, బనీను పట్టుకోని నీ పచ్చేదాక నాయి గట్టుమీద ఎదిరిసూసుకుంట సూసుంటం. నీవు పొద్దుమూకి వెండాలె తప్పుడు తప్పిపోయి వెంట యా కంపతార్లల్ల వడ్దగని ఉర్కి పోయి తెస్తం. సెనక్కాయ తెచ్చిపెట్టే అని గిమాలుకుంట అడిగిరు పాపం.

ఇగ బావ ఎవ్వమ్మను జూసి "ఎవ్వా, నీవు సదువేసూతం." అని అడిగిండు ఎవ్వలు నెత్తి అడ్డంగదిప్పుకుంట "నేను జదువను. అమ్మో! ఎంత ఉసారున్నవ్? నేను పదిసార్లు సదివే ట్యాళ్లకు నోటికి యాదిజేస్తా మనుకున్నవ్? నా చేతనే సె ఉపాయం; అట్లె సదువుత గని బావా! నాకు జాక్ అండ్ జిల్, లియో ది లయన్, టింకిల్ టింకిల్ లిటిల్‌స్టార్ ఇంగా ఎన్నో అంగ్రేజ్ పద్యాలు వొస్తవి. అవన్ని నీకు నేర్పుత గని మరి నాకు మన దొడ్డి ఉన్న గంగరేగిపండ్లు తెం పియ్యవా?" అని అడిగింది. ఆ మాట ఇనంగనే బావ ఒక్కసారి ఉలిక్కిపడిండు గని కాదంటె ఆడిపోరి ఇగ్గవడి సగులబడి అమ్మను ఇంట్ల సెట్టు వెట్టుకోని ఇంతలంగ్లాట ఎం ... ? నా కష్టం ఉబోకే నటం. అనుకోని "సరె ఏకి నీవు ఒడ్డికాడ

కావలిగాయి నేను గోడదుంకి తెస్త" నన్నడు. గని అప్పటికి ఆడ్నే మణుషులుమెసుల్తుంటె అనుముదొర్కక తెనుగురంగడు దెచ్చిన చెరుకు గడలు చేతులవట్టుకొని పిట్ట గోడెక్కి కూసోని కాళ్లూపుకుంట ఏశిసదువు తుంటె ఎన్క బావసదువుతున్నడు. ఇది జూసి పిల్లలంత ఉరు కుకుంట వోయి ఇంట్ల జొరవడి, "అత్తా ! అత్త ! ఇదో, బావ ఎచ్చక్క తోటి అంగ్రీజ్ నేర్సుకుం టుండడు. అక్క పంతులమ్మైంది. సూతువు రా." అని పిల్సుకుంట గుంజిన్రు. కొడుక్క అంగ్రీజ్ నేరుస్తుండదంటె ఎంతో సంబురం అయిందిముత్యాలమ్మకు. అప్పను రేపు మా వోడు లాయక్దా రయ్యేటోడ ను కొని ఉబ్బిపోయింది గని. 'అంతకొడుక్కు ఏలంత పోరి, రేపు వాణిఅదుపాజ్ఞల మసిలే పోరి గురువోలె నేర్పుతుండ దంటె ఎంతసిన్నతనం అనుకొని "ఎపతే ఆ మాట అంటున్నది? మీఎచ్చక్క లొచ్చక్క నేర్పితేగని బావదొరకు డెల్లారదు? పో నియ్యరు సత్తిపిం కాలు? అవుతలికి నడుస్తరా లేదా ?" అంట ఎలగొట్టింది.

మర్నాడు పిల్ల లెవ్వరు లేకుండజూసి అందరి కండ్లుగప్పి ఎచ్చమ్మ బావ ఇద్దరు గలిసి ఇంటెన్క గోడమీదికెల్లి దుంకి, పెరట్లజొరవడి గడ్డివాముల సాటు కెల్లి రేగిచెట్టు కాడికి వొయిన్రు. చెట్టు ఇర్గ గా సింది. కసరుపిండెలు దోరపండ్లు బాగా దొరమాగినపండ్లు ఎన్నెన్నో ఉన్నవి. చెట్టు నిండ గజ్జెగాసి నట్లుండది. గాని గడల తోటి, సువ్వలతోటి గొడ్తె కసరుగాయలు రాల్తవి. కమ్మలకత్తి పెట్టె టట్లు లేదు. అందుకోసం చెట్టెక్కాలె, బావ ఎక్కితె కింద ఎచ్చి ఒక్కతె ఉంటది. పక్కకు దయ్య ముండది. అందుకే ఇద్దరు చెట్టెక్కాలె, మరి ఏశికి కాళ్ళందవు. ఎట్లా మరి ?

"నా కేం బయంలేదు బావ నీవెక్కు."

"వొద్దు ఎశ్మ."

"మ రెట్ల బావ?"

"నా ఎన్క నీవు రా!"

"నీ వేము సెట్టు వారి ఎక్కుతవు. ఈ కొత్తపర్కిణి నేను ఎగ వాకే టప్పుడు సిగ్గితె ఎట్ల?"

బావకు నిజమే అనిపిచ్చింది.

"అయితే ఎప్పు నేను రాళ్ళ పోగుపెడ్త. ఈ రాతి మీదికెల్లి నా ఈపు మీద ఓ కాలుపెట్టి నీవు చెట్టు మొదట్ల ఓ కాలుపెట్టు. అటెంక కొమ్మ దొర్కవట్టుకొని, చెట్టుమొదలు పంగలల్ల నాకు సోటుంచి గూసో ఇంగనే నెక్కవస్త.

ఏశికి బావ ఎంత మంచో అనిపిచ్చింది. బావనువట్టుకొని ఏశి ఎక్కింది. బావఎక్కిండు కావల్సినన్నిపండ్లు సిల్క గొర్కినవి వాలాయించి ఏరుకోని తిన్నరు. తెంపుకోని కీసలు నింపుకున్నరు. సొలైనవి. ఇంగ బావ కిందికిదుంకిండు. పాపం ఏశికి దిగొస్తలేదు పట్కజారుద మంటె సెట్టు గీస్కపో తుండది. ఇం తట్లనె మెరుపుమెర్శి నట్లు రఘునాధరెడ్డి కోఆలోచ నొచ్చింది. దబ దబ చెట్టుడిగి నోడట్ల చెట్టు కింది బండ ఎక్కి వొంగిండు. "ఎప్పి బయపడకు చెట్టుదిక్కు మొకం జేయి ఎడమమోకా లొంచి చెట్టు కానిచ్చి నిలవడు. మెల్లగ ఆకాలు నా ఈపుమీదమోపుకుంట దిగు" అన్నడు బావ చెప్పినట్లె ఎప్పమ్మ అవలి మొకంజేసి రెండుజేతుల చెట్టును గట్టిగపట్టుకొని మెల్లగ దిగుతుండది.

ఇంతట్లనె బోజినాలకు పొద్దైంది. "సోటుజేసి శానసే పాయె. అన్న గూవొచ్చి "వొద్ద నైంపా?" అని అడ్గవట్టె ఆయనకు వొద్దనజేశ

మంటె, పనివడి "మారాగయ్య యాడుందదని" అడిగింది. పిల్లగాడు కండ్లవడకుంటె అన్నేమనుకుంటడు ? తలవపోరలల్లగలిసి ఇటువట్టకుం డైం డని అనుకుంట దేమొ ! ఎట్లజేతబ్బా ! అని బిరబిర ముత్యాలమ్మ ఇవతలికొచ్చి జూస్తె, పిల్లలు యాడ లేరు. ఇంతట్లనె 'రాత్రిపూటకు యాటను పొతంజేస్త'నని కటకో డొచ్చిండు. దడ్డి దెర్శివాస్తనని దడ్డి దరువాజ దెరిసె ట్యాళ్ళకు కొడుక్కు వొంగిండు; వాణి సల్వాఅంగిమీద ఏళి కాళ్ళువెట్టి దిగుతుండది.

"వాయబ్బ ! ఎంత పనాయె ! పోయి పోయి అదునా కటికోని కండ్లల్ల వడె గదబ్బ ! అమ్మో ! పోరి తిప్పి తిప్పి కొడ్తె పదేండ్లు లేదు. ఇప్పుడే వాణ్ణి కట్టెకుక్కను జేసితిప్పుతుండది. తల్లీ నయం. కండ్లుదెర్శిన. కానక కంపల వడ్తుంటి. ఈపోరి కో దండం దీని సంబం దాని కో దండం." అని బిరబిరవోయి "రాగా ! ఏం జెస్తుండవురా ?" అని చెప్పువట్టి గొర గొర గుంజుకొచ్చింది. అట్లొచ్చి దివానుపీటమీద గూసున్నఅన్నను జూసి, "అన్నా ! సాలు నీ ఇంటికివొచ్చినందుకు మర్యాద బాగనె జేసినవ్. తల్లిగారింటికి వెయ్యిదండాలు. ఇన్నాళ్ళనుండి కడ్పు చించుకుంటె కాళ్ళమీద వడ్త దని కడ్పులవెట్టుకొని ఊకె ఉన్న నీ పెండ్లామన్న సూటిపోటిమాట లన్నిబరిచ్చిన. ఇగ నన్ను నా పిల్లగాణ్ణి నీ పిల్ల కంట్లె కనుపా పోలె దిర్గ మంటె మా శాత గాదు. నాకు మీ సమంద మే వొద్దు. సవారికచ్చరం గట్టియ్యి. నేను పోతా" అని పయన మైంది.

"రాజీ ! నాకు ఆకలిలేదు. వొడ్డనజేయకుండి. రుక్మిణమ్మను పిల్లను దోల్కొని రేపే పొమ్మనిజెప్పు" అని అనుకుంట అవతలికినడ్సిండు కాళిరెడ్డి.